18వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 11 మార్చి 2025
పేజీలు : 11

## ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలి



**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 10)ః ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 99 పిర్యాదులు మిగతా 3లో

# విద్యార్థులకు సకల వసతులు కల్పించాలి





మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 10)ః విద్యార్థులకు సకల వసతులు కల్పించాలని సీతా రాం దూళి పాళ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపల్‌లో ఏర్పాటు చేసిన గుడ్ మార్నింగ్ మణి కొండ మార్నింగ్ వాక్ లో భాగంగా మణి కొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళపాళతో మిగతా 2లో

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి

## జిల్లా అధికారులను ఆదేశించిన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 10)ః చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం, హైదరాబాదు సచివాలయం నుంచి సాగు నీటి నిర్వహణ, సరఫరాపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ పీ. గోపి, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... నీటి పారుదల, వ్యవసాయ, విద్యుత్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పంటలకు సాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మిగతా 3లో




## నాలుగు నెలలుగా జీతాలు లేక పంచాయతీ కార్మికుల జీవితాలు దుర్భరం

- గ్రామపంచాయతీ కార్మికుల జీవితాలు అంధకారంలో..
- మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట కార్మికుల ఆందోళన
- కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ

రోజూ కష్టపడి పనిచేస్తాం? కానీ జీతం రావటం లేదు. పిల్లల చదువులు ఆగిపోయాయి? ఇంటి అద్దె కట్టలేక గదిలోంచి బయటకు పంపిస్తున్నారు. బడికి వెళ్లలేని పిల్లల కళ్లల్లో ప్రశ్నలు? భోజనం పెట్టలేక తల్లిదండ్రుల మనసులో వేదన??ఇదీ గ్రామపంచాయతీ కార్మికుల అసహాయ స్థితి!



కలెక్టరేట్ ముందు నిరసన తెలుపుతున్న దృశ్యం.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 10)ః జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులు నాలుగు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. వేలాది కుటుంబాలు నిత్యావసరాలు కూడా కొనలేని పరిస్థితిలోకి చేరాయి. తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. మిగతా 3లో

# ఆమనగల్లులో ఆక్రమణకు గురవుతున్న జాతీయ రహదారి



రోడ్డుపై అడ్డగోలుగా పార్కింగ్ చేసిన వాహనాలు

- పట్టించుకోని అధికారులు.
- ప్రమాదాలకు అడ్డాగా మారిన చౌరస్తా
- ట్రాఫిక్ జామ్‌తో ప్రయాణికులు బేజార్

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 10 )ఆమనగల్లు పట్టణంలోని శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి పై చిరు వ్యాపారులు యదేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడుతున్న పట్టించుకునే నాథుడు లేడని ప్రయాణికులు, వాహనదారులు వాపోతున్నారు. మిగతా 2లో



ఆమనగల్లు జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

– విజయ ఫోటో స్టూడియో ప్రారంభించిన సొసైటి చైర్మెన్, మాజీ సర్పంచ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 10)ః యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని ఆర్థికంగా ఎదగాలని చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో మీర్జాగూడ గ్రామానికి చెందిన గౌరీశంకర్ నూతనంగా ఏర్పాటు చేసిన విజయ ఫోటో స్టూడియోను సోమవారం చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్, మాజీ సర్పంచ్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూసి సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరు తమ కాళ్లపై వారు నిలబడేలా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని ముందుకు సాగాలన్నారు. ప్రొప్రైటర్ గౌరీశంకర్ వ్యాపార రంగాల్లో రాణించి ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, మీర్జాగూడ గ్రామ రేషన్ డీలర్ గోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మల పల్లి జనార్దన్, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు బీమయ్య, నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, బీజేపీ యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, గ్రామస్తులు, యువకులు తదితరులు ఉన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డాటా సైన్స్ కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేత

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 10): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని బడంగ్పేట్ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ మహిళ సాదికారిత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉమెన్ ఇన్ ఏ ఐ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షత కాలేజీ ప్రిన్సిపాల్ సిహెచ్ ప్రసాదు వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డాటా సైన్స్ క్లాసెస్ చక్కగా విద్యార్థులు 20 రోజుల్లో పూర్తి చేసిన కోర్స్ సర్టిఫికెట్లును లివింగ్ ఫౌండేషన్ తరపున అందజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సోర్స్ పర్సన్ సంజీవ్ చక్కగా విద్యార్థులకు బోధించిన విద్యార్థుల తరఫున కాలేజీ ప్రిన్సిపాల్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా డిగ్రీ కళాశాల తరఫున సంజీవు లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ జ్యోతి, డాక్టర్ కిరణ్మయి, మహిళా ఉద్యోగులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.




# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 10): మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామానికి చెందిన కట్ట చిన్న వెంకటమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 9న మృతిచెందింది. ఈ మేరకు స్థానిక నాయకులు విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు రెడ్డిరెడ్డి కృష్ణారెడ్డి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్‌లకు తెలుపడంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇట్టి సహాయాన్ని సోమవారం గ్రామ నాయకులు మృతురాలి కుమారుడు కట్ట రాములుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ట జంగయ్య, మహేష్, మల్లయ్య, అంజయ్య, శంకర్, రాజశేఖర్, అనిల్, జంగయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లు, జెసిబి పట్టివేత – కేసు నమోదు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 10): కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామపరిధిలోని సర్వేనెంబర్ 321/1లోని ప్రభుత్వ భూమిలో ఈనెల 9న రాత్రి అక్రమంగా మట్టి తరలింపుకు పాల్పడతున్న నాలుగు టిప్పర్ వాహనాలు, ఒక జెసిబి యంత్రంను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ వరప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పుల్లేరుబోడ్‌తాండకు చెందిన నేనావత్ శ్రీను, గాన్గుమర్లతాండకు చెందిన మునావత్ శ్రీను అనే ఇద్దరు వ్యక్తులు అన్మాస్‌పల్లి శివారులోని సర్వే నెంబర్ 321/1లో గల ప్రభుత్వ భూమినుండి 4 టిప్పర్లు, ఒక జెసిబి యంత్రంతో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండ మట్టిని తరలిస్తున్నారన్న అన్మాస్‌పల్లి గ్రామస్థులు ఇచ్చిన సమాచారంతో వెంటనే అక్కడికి చేరుకొని లోడ్‌కు సిద్ధంగా వుంచిన 4 టిప్పర్లు, ఒక జెసిబి యంత్రాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్.ఐ తెలిపారు. ఈ మేరకు అక్రమంగా మట్టి తరలింపుకు పాల్పడుతున్న జెసిబి డ్రైవర్‌తో పాటు టిప్పర్ డ్రైవర్లు, యజమానులైన మునావత్ శ్రీను, నేనావత్ శ్రీనులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ వరప్రసాద్ తెలిపారు.

# ఆమనగల్లులో ఆక్రమణకు గురవుతున్న జాతీయ రహదారి



**మొదటిపేజీ తరువాయి...** ఫలితంగా తరచూ పట్టణంలోని ప్రధాన కూడలిలో ట్రాఫిక్ జామ్ అవుతున్న చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. నాలుగు మండలాల కూడలి అయి దినదినాభివృద్ధి చెందుతున్న ఆమనగల్లు పట్టణంలోని ప్రధాన రహదారిపై వాహనాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండడంతో పాటు తమ అవసరాల నిమిత్తం పరిసర మండలాల ప్రజలు రోజు రాకపోకలు సాగిస్తుడడం తో పట్టణం రద్దీగా మారినది. పట్టణంలోని బస్టాండ్ స్కూల్ నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు చిరు వ్యాపారాలు, వాహనాల పార్కింగ్ తో బస్సులు, పెద్దపెద్ద వాహనాలు వెళ్లాలంటే పద్మవ్యూహాన్ని దాటి బయటికి వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. రోడ్డు కిరువైపులా వ్యాపారులు తోపుడు బండ్లు, టిఫిన్ సెంటర్ వాహనాలు, జ్యూస్ బండ్లు, చాయ్ బండ్లు పెట్టడం, కొందరు దుకాణాల యజమానులు రహదారి తమ సొంత సొత్తు అన్నట్లు చాయి బండ్లకు, జ్యూస్ సెంటర్లకు అద్దెకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారని వారు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రభుత్వం రోడ్డు విస్తరణ చేపట్టినా కొన్ని రోజులకే రోడ్డుపై అక్రమాలు వెలిసి యధాస్థితికి వస్తుందని అలాంటప్పుడు రోడ్డు విస్తరణ చేసి ఏం లాభం అని వారు ప్రశ్నిస్తున్నారు. బస్టాండ్ లోపల నుండి కల్వకుర్తి వైపు వెళ్లే మలుపు వద్ద రోడ్డుపైనే వాహనాలు పార్కు చేయడంతో బస్సులు యు టర్న్ చేయడానికి డ్రైవర్లు నానా తంటాలు పడుతున్నారని దీంతో రహదారిపై ట్రాఫిక్ కు తరచూ అంతరాయం ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. ఫలితంగా ప్రమాదాలు సైతం జరుగుతున్న స్పందించాల్సిన మున్సిపల్ అధికారులు, పోలీసులు, హైవే అథారిటీ సిబ్బంది తమకు ఏమి పట్టదులే అన్న రీతిలో వ్యవరిస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జాతీయ రహదారిపై అక్రమణలను తొలగించి ప్రయాణికులు, వాహనదారుల ఇబ్బందులను తొలగించి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులకు సకల వసతులు కల్పించాలి



**మొదటిపేజీ తరువాయి...** పలువురు నాయకులతో కలిసి ఉప్పాలగూడలోని వినాయక్‌నగర్ పేజ్ 2 పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణికొండ దీన పరిస్థితిలో ఉందని, చెత్తా చెదారంతో నిండి ఉన్న రహదారులు, పర్యవసానంగా దోమల బెడదతో ప్రజలందరూ అనారోగ్యం పాలవుతున్నారన్నారు. డ్రైనేజి వ్యవస్థ సరిగా లేనందువలన పొంగి పోర్లుతూ దుర్గంధంతో నిండిపోతున్నాయని అన్నారు. విద్యార్థుల పరీక్షల సమయంలో పద్ధతి లేకుండా పవర్ కటింగ్‌లు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అధికారులు పట్టించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుట్టమీది నరేందర్, కుంబగళ్ల ధన్‌రాజ్, బొమ్ము ఉపేంద్రనాద్‌రెడ్డి, సంఘం శ్రీకాంత్, సుమనళిని, భానుచందర్, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేడు గ్రామములో ఎస్సి కాలనీలో 4 లక్షాలతో సి సి రోడ్డు ప్రారంభము



జిల్లేడు– చౌదరి గూడ. మేజర్ న్యూస్:(మార్చి. 10): మండల పరిధిలోని జిల్లేడు గ్రామములో సోమవారంనాడు ఎస్సి కాలనీలో 4 లక్ష ల రూపాయ లు తో సి సి రోడ్డు ప్రారంభము చేశారు. గ్రామానికి ఎస్సి. సబ్ ప్లాన్ కింద రోడ్డు వేస్తున్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివెంద్రము పల్లి రాజు. మాసుల సత్యాయ్య. ఏల్లేష్. బెక్కెమ్ శేశిధర్. మాజీ ఎంపిటిసి సత్యనారాయణరెడ్డి. భాస్కర్. బిసి సెల్ తాలూకా అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్. వీరన్న పెట్ సలీం. మద్దూరు జంగయ్య. పద్మరము నర్సింహులు. ఎంగ్గన్నొల్ల బాల య్యా. మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సిహ్మారెడ్డి. కిష్టయ్య. ఏ దిర రవికుమార్. కసులబాదు రాజేష్. బద్రు నాయక్ కావలి వెంకటేష్ పాల్గొన్నారు.

## మంచినీటి, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని జలమండలి అధికారులను కోరిన 14వ వార్డు వాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 10): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మంచినీటి, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని 14 వ వార్డు ప్రజలు అధికారులను కోరారు. ఈ మేరకు మర్యాదపూర్వకంగా వినతిపత్రాన్ని అందజేశారు. అందులో డ్రైనేజీ లైన్ సమస్యలు, మంచినీటి సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అమీన్, మాజీ వార్డు సభ్యులు సయ్యద్ రహీం హుస్సేన్, మహిందర్ యాదవ్, ఎండీ అఖీల్, కిషోర్‌యాదవ్ పాల్గొన్నారు.

## నాలుగు నెలలుగా జీతాలు లేక
# పంచాయతీ కార్మికుల జీవితాలు దుర్భరం


అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

మొదటిపేజీ తరువాయి... అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

**జీతాలు లేక పేదరికంలో కార్మిక కుటుంబాలు**

ఈ కార్మికులు ఊరికి ఊరు పారిశుద్ధ్యం కాపాడుతూ, ప్రజలకు సేవలందిస్తూ, తెల్లవారుజాము నుంచే శ్రమిస్తారు. కానీ, నాలుగు నెలలుగా ఒక్క రూపాయి జీతం కూడా అందక సర్వం కోల్పోతున్నారు. బడికి వెళ్లే పిల్లల ఫీజులు కట్టలేక ఇంటికే పరిమితమవుతున్నారు. కొంతమంది కార్మికులు వైద్య ఖర్చులను భరించలేక తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో బతుకుబండిని లాగుతున్నారు.రెండు పూటల భోజనం కూడా పెట్టలేకపోతున్నాం? ఇంటి యజమానులు అద్దె కోసం ఒత్తిడి చేస్తున్నారు? మా పరిస్థితిని చూడటానికి ఎవరూ లేరా? అని ఆవేదన వ్యక్తం చేశారు ఓ మహిళా కార్మికురాలు.

**సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి: సిఐటియు**

కార్మికుల తరపున సిఐటియు ప్రతినిధి ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ... జీతాలు రాకపోవడం వల్ల కార్మికుల జీవితాలు నరకయాతన అనుభవిస్తున్నాయి. జీతాలు వెంటనే చెల్లించకపోతే ఉగ్రరూపం దాల్చే పోరాటానికి సిద్ధమవ్వాలి. ప్రభుత్వం దీనిపై స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలి అని అన్నారు. అధికారుల సమీక్ష ? పరిష్కారం ఎప్పటికి?జిల్లా అదనపు కలెక్టర్ వినతిపత్రం స్వీకరించినట్లు, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కానీ, వాస్తవానికి వేతన చెల్లింపులు ఆలస్యం కావడం కొనసాగుతూనే ఉంది. అధికారుల నిర్లక్ష్యంతోనే కార్మికులు మరింత దయనీయ స్థితికి చేరుకుంటున్నారు.

# రథోత్సవం... రమణీయం...!

- జనసంద్రం మధ్య పార్వతీ పరమేశ్వరుల రథోత్సవం
- మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య



నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (మార్చి 10): హర హర మహాదేవ శంభో శంకర అంటూ నామస్మరణలతో ఎల్లకొండ గ్రామం పులకించింది. శ్రీ పార్వతీ పరమేశ్వరుల వారోత్సవాలలో భాగంగా సోమవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలో శ్రీ పార్వతీ పరమేశ్వరుల బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన పార్వతీ పరమేశ్వరుల దివ్య రథోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు.భక్తులు ఓం నమ: శివాయ నమస్కారములు..వేదపండితుల మంత్రోచ్చారణలు... డప్పువాయిద్యాల మధ్య శ్రీ పార్వతి పరమేశ్వర రథోత్సవ పర్వం కొనసాగింది.ఉదయం స్వామివారి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా తీసుకువచ్చారు.శ్రీ పార్వతీ పరమేశ్వరులను రథంపై గ్రామంలో హనుమాన్ దేవాలయం నుండి పుర విధులు గుండా దేవాలయం వరకు ఊరేగించారు.రథాన్ని లాగితే అంతా శుభం కలుగుతుందని భక్తుల నమ్మకం అందుకే రథాన్ని లాగేందుకు ప్రతి ఒక్కరు పోటీ పడ్డారు.రథోత్సవం చూడడానికి గ్రామస్తులు, బంధువులు, చుట్టుపక్కల గ్రామల ప్రజలు, భక్తులు భారీగా తరలి వచ్చారు. భక్తుల రద్దీతో గ్రామం మొత్తం శివనామ స్మరణంతో మారుమోగింది. రథోత్సవంలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండ నవాబ్ పేట ఎస్ఐ కే. అరుణ్ కుమార్ సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కాలే యాదయ్య రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి పట్లోళ భరత్ రెడ్డి,మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి,గ్రామ పెద్దలు,భక్తులు ఎల్లకొండ దేవాలయ ప్రధాన అర్చకులు నాగేశ్వరయ్య స్వామి,బస్వారాజ్ స్వామి, చంద్రశేఖర్ స్వామి విశ్వశ్వర్ స్వామి, పూర్ణచ్చందర్ స్వామి, నందం స్వామి, సంతోష్ స్వామి, మహేష్ స్వామి, నాగరాజు స్వామి, గంగాధర్ స్వామి, జగదీశ్ స్వామి ,శ్రీశైలం స్వామి, ప్రదీప్ కుమార్ స్వామి, చంద్రమౌళి స్వామి, గ్రామస్తులు, భక్తులు, చుట్టుపక్కల గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి తరలిస్తున్న సమర సర్కార్ అరెస్ట్

- నిందితుని వద్ద నుంచి మూడున్నర కిలోల గంజాయి స్వాధీనం
- ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంజాయి, మత్తు పదార్థాల రవాణాపై నిఘా ఏర్పాటు
- మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వారి వివరాలు తెలిస్తే **8712658740** నంబర్ కు సమాచారం ఇవ్వండి : ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 10):మూడున్నర కిలోల గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తిని మేడ్చల్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఎస్సై రాఘువేశ్వరరావు తన సిబ్బందితో కిష్టాపూర్ రోడ్డులో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా ఒడిస్సా రాష్ట్రానికి చెందిన మల్కాన్ గిరి జిల్లా పులిమెట్ట గ్రామస్తుడైన సమర సర్కార్ అనే వ్యక్తి నుంచి మూడున్నర కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. నిందితుడు సమర సర్కార్ గత కొంతకాలంగా ఒడిస్సా రాష్ట్రం నుంచి అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్టు విచారణలో తేలింది. గంజాయిని పట్టుకున్న పోలీసులను సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం నవనీత రెడ్డి అభినందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణాపై గట్టి నిఘా ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. మేడ్చల్ పారిశ్రామిక వాడ, విద్యాసంస్థల వద్ద నిఘా ఉందన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు రవాణా చేసిన, విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని అక్రమంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వారి వివరాలు తెలిస్తే 8712658740 అనే నంబర్ కి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## చివరి ఆయకట్టు వరకు
# సాగు నీరు అందించాలి

మొదటిపేజీ తరువాయి...

అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధికంగా వరి సాగవుతోందని, ఎగువ భాగాన రైతులు ఎక్కువ మోటార్ లు పెడుతున్నారని, చివరి ఆయకట్టు వరకు కూడా సాగు నీరు అందించాలని, సాగు నీటి కొరత రాకుండా చూడాలన్నారు. ఎక్కడా పంటలు ఎండి పోకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏడి లక్ష్మి కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమహారతి, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) సుదీర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి...


సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

సమర్పించారని, వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు, ఇరిగేషన్, భూ సర్వే, గ్రామ పంచాయతి, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్డిఓ వాసు చంద్ర, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ గ్రామంలో బీరప్ప జాతర

- హాజరైన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్


జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 10): మండలపరిదిలోని నర్సాపూర్ గ్రామంలో బీరప్ప జాతర మహోత్సవానికి సోమవారం మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మండల పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి,మండల సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు.పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి జాతరను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.నర్సాపూర్ గ్రామం తో పాటు, నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.వీరి వెంబడి వికారాబాద్ టౌన్ ప్రెసిడెంట్ గోపాల్, ప్రధాన కార్యదర్శి గాండ్ల మల్లికార్జున్,మండల యువజన విభాగం అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డి,నర్సిములు, మహిపాల్ రెడ్డి, అంజయ్య, సర్పంచులు వెంకట్ రాంరెడ్డి,దోర్నాల్ వెంకట్ రాంరెడ్డి,శశాంక్, మహేష్,బోడ వెంకట్,నర్సాపూర్ మాజీ సర్పంచ్ కే.చంద్రయ్య,గ్రామ కమిటీ అధ్యక్షుడు బీర్ల రవి, నాగేష్,సీను, నందు, చెంద్రప్ప,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీవర్గీకరణకై చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

▶▶ కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడిని సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి, కాంగ్రెస్ అగ్రనేతలు

▶▶ ఎస్సీల సంక్షేమానికి, వర్గీకరణకై చేపట్టిన చర్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని సూచన



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 10): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మ కాంగ్రెస్ ఎస్సీసెల్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన విషయం విధితమే. ఈమేరకు సోమవారం ఆయన కాంగ్రెస్ ఎస్సీసెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పండి పెటంయ్య, వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్యార నర్సింహ్మను వారు కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ శాలువాలతో సత్కరించి అభినందించినట్లు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే, కాంగ్రెస్ అగ్రనేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చేపట్టిన చర్యలను ప్రజలు ముఖ్యంగా మాదిగ, మాదిగ ఉపకులాల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని సూచించినట్లు కాంగ్రెస్ ఎస్సీసెల్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షులు, గ్రామకమిటిలను నియమించి పార్టీ బలోపేతానికి, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల సంక్షేమానికి అమలుచేస్తున్న పధకాలను వివరించి పార్టీకి చేరువచేయాలని సూచించినట్లు గ్యార నర్సింహ్మ వెల్లడించారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ ఎస్సీసెల్ ముమ్మరంగా కృషిచేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి పేర్కొన్నట్లు కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు వివరించారు. ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన సమయంలో తనతో పాటు మాడ్గుల మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, సుద్ధపల్లి మాజీ ఉపసర్పంచ్ కొప్పుల శేఖర్‌గౌడ్, కడ్తాల్, ఆమనగల్లు మండలాలకు చెందిన టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, ఏఎమ్‌సి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, ఏఎమ్‌సి మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ నాయకులు రమణారెడ్డి, సాయిలు తదితరులు ఉన్నట్లు కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు గ్యార నర్సింహ్మ వివరించారు.





# తుల్జా భవానీ దేవాలయంకు రూ. లక్ష విరాళం అందించిన సంజయ్ గాంధీ నగర్ కాలనీవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 10): తుల్జా భవానీ దేవాలయం అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తున్నట్లు సంజయ్ గాంధీ నగర్ కాలనీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గుండ్రపల్లి రాజేష్‌లు అన్నారు. రూ.లక్షను తుల్జా భవానీ దేవాలయం కోసం సంజయ్‌గాంధీ కాలనీ నుంచి విరాళంగా సేకరించి అందజేశారు. ఆలయ అభివృద్ధికి కాలనీ తరపున మరింత పని చేయడం జరుగుతుందన్నారు.

# జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఈడీని కలిసిన వసంతం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 10): రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పద్మావతిని సోమవారం ఆమె చాంబర్‌లో టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శాలువతో సన్మానించారు.

# జిహెచ్ఎంసి కార్పొరేషన్లో లేని టాక్సీలు... మీర్‌పేట్ కార్పొరేషన్లో విధించడం న్యాయమా...

▶▶ వికర్ సెక్షన్ కాలనీలను గుర్తించి నీటి బిల్లులను మాఫీ చేయాలి

▶▶ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కు ఇంటి పన్ను తగ్గించాలని బిజెపి నేతలు వినతి



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి10): ఎక్కడ లేని విధంగా ఇంటి పన్నులను జిహెచ్ఎంసి కార్పొరేషన్లో లేని టాక్సీలు మీర్పేట్ కార్పొరేషన్లో విధించడం ఎంతవరకు న్యాయమని ప్రజలు ఆందోళన చెందుతున్న తరుణంలో బిజెపి నేతలు కమిషనర్ జ్ఞానేశ్వర్ కు ఇంటి పన్నులు తగ్గించాలని వినతి. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారీగా పెంచిన ఇంటి పన్నులను తగ్గించి, వీకర్ సెక్షన్ కాలనీలలో నీటి బిల్లులను మాఫీ చేయుట గురించి భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తూ కమిషనర్ జ్ఞానేశ్వర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఇట్టి విషయాలు పై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులకు మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఎక్కడ లేని విధంగా భారీగా పెంచిన ఇంటి పన్నులను కట్టలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పక్కనే ఉన్న బడంగ్పేట్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి కార్పొరేషన్లలో లేని టాక్స లు మీర్పేట్ కార్పొరేషన్ లలో విధించడం ఎంతవరకు న్యాయమని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గతంలో మీర్పేట్ కార్పొరేషన్లలో వీకర్ సెక్షన్ కాలనీలను గుర్తించి నీటి బిల్లులను మాఫీ చేయాల్సిందిగా జరిగిన కౌన్సిల్ సమావేశంలో చర్చించాం. అదేవిధంగా దీనిపై శాసనసభ్యురాలు అధికారులను తగ్గించాలని ఆదేశించారు. వాటి మీద కూడా చర్చించి త్వరగా నిర్ణయం తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ ప్రజల కోరిక మేరకు పెంచిన ఇంటి టాక్స లను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ పెంచిన ఇంటి టాక్స లను తగ్గించేంతవరకు.ప్రజల పక్షాన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు పెద్ద సంఖ్యలో ధర్నా కార్యక్రమం చేపడతామని భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన వినతి పత్రములో తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, జిల్లా నాయకులు మద్ది రాజశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కసోజు అర్పితా,లాతశ్రీ, మాజీ ప్రజా ప్రతినిధులు కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, జిల్లెల అరుణా ప్రభాకర్ రెడ్డి, గౌరీ శంకర్, కిషోర్, అమర్నాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు స్థూల ప్రభాకర్, గడ్డం జగన్, యాదగిరి యాదవ్, ద్యాసని తిరుపతి రెడ్డి, సత్తయ్య, సుధాకర్, కషిరం యాదవ్, గోపీనాథ్,శ్రీధర్,కార్తీక్ సాగర్, శివకుమార్ చారి,మనీష్,అనిల్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ నూతన కమిటీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 10): మాదిగల ఉద్యోగుల ఫెడరేషన్ కందుకూరు డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రంగారెడ్డి కార్యవర్గం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా యు.యశ్వంత్, అధ్యక్షులుగా బి.యాదగిరి, ప్రధానకార్యదర్శి జె.కృష్ణ, కోశాధికారి జె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బి.రామ్‌దాస్, కార్యవర్గ సభ్యులు జె.బాల్‌రాజ్‌లను ప్రకటించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు మల్లేపల్లి కృష్ణ మాదిగ, గానుగుపేట జంగయ్య, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు గానుగుపేట జంగయ్య, ఎఈఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామేశ్వర వీరాంజనేయ బ్రహ్మోత్సవాలు




కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 10): కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామంలోని రామేశ్వర వీరాంజనేయస్వామి ఆలయంలో సోమవారం బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా నిర్వహించారు. రెండు రోజులపాటు కొనసాగిన ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ ధర్మకర్తలు కొర్పోలు లీలాలక్ష్మారెడ్డి దంపతుల చేతుల మీదుగా , అర్చకులు మేళ్ళూరి వెంకటేశ్వర శర్మబృందం ఆద్వర్యంలో నిర్వహించిన పూజలకు సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు, హోమం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్మాస్‌పల్లితో పాటు సమీప గ్రామాల భక్తులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు కోర్పోలు కృష్ణారెడ్డి, విజయ్ భాస్కర్‌రెడ్డి, కోర్పోలు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రాజు గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు సిల్వేరు శ్రీరాములు, జగన్‌గౌడ్, కేశవులు యాదవ్, వెంకటేష్ యాదవ్, భారత్ యాదవ్, కృష్ణ యాదవ్, అనిల్ కుమార్ యాదవ్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# న్యూజిలాండ్‌పై భారత్ విజయం

## ఆనందోత్సాహాలలో క్రికెట్ అభిమానులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 10):ఛాంపియన్స్ ట్రోఫీలో ఇండియా విజయకేతనం ఎగరవేయడంతో ఆదివారం రాత్రి జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలో సంబరాలు అంబరాన్నంటాయి. క్రికెట్ అభిమానులు బాణసంచా పేల్చి భారత్ విజయాన్ని ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఆదివారం దుబాయ్ లో న్యూజిలాండ్ పై భారత్ ఘన విజయం సాధించిన వెంటనే శ్రీరామ కాలనీ బిజెపి నాయకులు షేర్ సింగ్ యోగి ఆధ్వర్యంలో క్రికెట్ అభిమానులు లక్ష్మణ్ ముదిరాజ్, వేణుగోపాల్, సంజు గిరి, గోపాల్, నర్సింగ్ రావు, మహాదేవ్ తదితరులు స్వీట్లు పంచుకొని బాణాసంచా పేల్చి ఉత్సాహంగా జయహో భారత్ అంటూ నినాదాలు చేశారు.

# పీఎం విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

● జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్.

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 10)ః సాంప్రదాయ చేతివృత్తుల వారు ఆర్థికంగా మరింత స్థిరపడేందుకు పీఎం విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేటులోని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఛాంబర్‌లో విశ్వకర్మ వృత్తులపై ఆధారపడ్డ కుటుంబాలను ఆదుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధానమంత్రి స్వానిధి పథకం అమలు, పురోగతిపై వివిధ శాఖల అధికారులు, పథకం అమలు కమిటీ సభ్యులతో అదనపు కలెక్టర్ సుధీర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... విశ్వకర్మ వృత్తులపై ఆధారపడ్డ కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి అధికారులు తోడ్పాటునందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, కంసాలి, చాకలి, మంగలి, ఉప్పరి తదితర 18 రకాల చేతివృత్తుల వారు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. సి.ఎస్.సి కేంద్రాల ద్వారా విశ్వకర్మ చేతి వృత్తుల వారు దరఖాస్తులు చేసుకునే విధంగా అదేవిధంగా అధికంగా పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. రుణాల కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. చేతి వృత్తులపై ఆధారపడే కుటుంబాలకు వివిధ వృత్తుల్లో శిక్షణ పొందేందుకు ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డిబిసిడిఓ కే ఉపేందర్, మెప్మా పిడి రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, వెంకటయ్య, ఎస్సీ కార్పొరేషన్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కంకర వేశారు-రోడ్డు వేయడం మర్చారు...

● 8 నెలలు గడుస్తున్నా పూర్తికాని రోడ్డు పనులు
● వాహనదారులకు తప్పని తిప్పలు


కంకర వేసిన దృశ్యం

పూడుర్ మేజర్ న్యూస్ (మార్చ్ 10)ః పూడూరు మండల పరిధిలోని నిజాంపేట్ మేడిపల్లి,చింతలపల్లి,కంకల్ గ్రామాల వరకు బీటీ రోడ్ పనులు ప్రారంభించి 8 నెలలు గడుస్తున్న పనులు పూర్తి కాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు మొత్తం కంకర వేయడంతో అటుగా వెళ్లే వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు కనీసం టూ వీలర్ వాహనం వెళ్లడానికి కూడా చాలా ఇబ్బందిగా ఉందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థులకు పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు ఈ దారి గుండా వెళ్లి ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిదని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు రైతులు విద్యార్థులు ప్రతిరోజు ఈ దారిగుండని నిత్యవసరాల కోసం కొరకు వెళ్తుంటారు నెలలు గడుస్తున్న పనులకు పూర్తి కాకపోవడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి పండగ రోజున నిజాంపేట్ మేడిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కారు అదుపుతప్పి ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రోడ్డుపై కంకర తేలడంతో అత్యంత ప్రమాదకరంగా మారినట్లు తెలిపారు మండలానికి దూరంగా ఉన్న గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రోడ్లు బాగుండాలని అన్నారు. రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయకపోతే ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్ తో పనులు పూర్తి చేయించాలని కోరారు.

# మహిళలకు అన్నీ రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలి

● మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది ● నిలువెత్తు రూపం సావిత్రి బాయి పూలే
● బీసీ సంఘం నేత రాజ్ కుమార్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 10)ః విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి భారతీయ సంఘ సంస్కర్త మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే అని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ అన్నారు సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం నాడు హోటల్ హిమాలయాస్ లో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాజ్ కుమార్ పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ సబండవర్గాల అభివృద్ధికి కృషిచేసిన జ్యోతిరావు



పూలే భార్య సావిత్రిబాయి పూలే సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ముఖ్యంగా మహిళలు చదువుల్లో రాణించినప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని సమాజంలో మహిళలు పురుషులతోపాటు సమానంగా ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని 50% పైగా ఉన్న మహిళలకు అన్ని రంగాల్లో సమాన వాట కల్పించాలని రాజ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్,బిసి మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షురాలు మంజుల, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీనరసమ్మ,మహిళా సంఘం పెద్దేముల్ అధ్యక్షురాలు శివలీల, బషీరాబాద్ మండల అధ్యక్షురాలు వీరమని, పట్టణ మహిళా కార్యదర్శి జగదీశ్వరి నాయి, బ్రాహ్మణ సమాజం అధ్యక్షులు పరమేష్,కుమ్మరి సంఘం అధ్యక్షులు పాండు, రజక సంఘం అధ్యక్షులు రమేష్, బిసి మహాసేన కన్వీనర్ ఆనంద్,బిసి పెద్దమొల్ మండల యువజన సంఘం అధ్యక్షులు నవీన్, గౌడ సంఘం నాయకులు బాబా గౌడ్, బిసి సోషల్ మీడియా ఇంచార్జ్ బసవరాజ్, బహుజన యువ నాయకులు అరుణ్ రాజ్, దుబాయ్ వెంకట్, జుంటుపల్లి వెంకట్, ఆనంద్, రామ్ రెడ్డి, రాజు ,సయ్యద్ లాల్, వివేక్ తదితరులు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించి వారిని స్మరించుకున్నారు.

# శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 10)కుల్కచర్ల మండల పరిధిలోని బండ వెల్కిచర్ల శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఉండి లెక్కింపు జరిగిం ది. ఇందులో భాగంలో శ్రీ భ్రమరాంబ సేవాసమితి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమితి సభ్యులకు ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, కార్యనిర్వాహణాధికారి నర్సయ్య, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ మధుబాబు మరియు ధర్మకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. లెక్కింపులో భాగంగా ఉండి మొత్తము,28,7591 తుల నుండి దక్షిణలు సమకూరినట్లు నిర్వాహకులు తెలిపారు.



## మల్లయ్య నగర్ కాలనీలో ఘనంగా
# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 10)ః
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ పరిధిలోని మల్లయ్య నగర్ కాలనీలో అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 50 మంది మహిళలు పాల్గోని ఆటపోటీలు అడారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మనదేశంలో మహిళల యొక్క పాత్ర ఎంతో విశిష్టమైనదని తెలిపారు.అన్ని రంగాలలో ముందుకు సాగుతూ భారత ప్రపంచ లందరికీ ఆదర్శం గా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గోన్నారు.

## మేడ్చల్ నియోజకవర్గం
# యూత్ కాంగ్రెస్ కమిటీలు రద్దు

● త్వరలో నూతన కమిటీ ఏర్పాటు చేస్తాం
● పార్టీ కోసం కష్టపడిన వారికి కమిటీలో సముచిత స్థానం కలిపిస్తాం ● మేడ్చల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి10)ః త్వరలోనే పార్టీ కోసం కష్టపడిన వారికి యూత్ కాంగ్రెస్ పదవులలో స్థానం కల్పిస్తామని మేడ్చల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్ స్పష్టం చేశారు.సోమవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. మేడ్చల్ నియోజక వర్గంలోని యూత్ కాంగ్రెస్ పాత కమిటీలన్ని రద్దు చేశామని త్వరలోనే నూతన కమిటీలను ప్రకటిస్తామని తెలిపారు. కింద స్థాయి నుంచి ఎవరు ఎక్కడ ఏం పని చేశారో అధ్యయనం చేసి వారికి తగిన పదవులు ఇస్తామని వెల్లడించారు. యూత్ నాయకులు,కార్యకర్తలు సాధికారత సాధిస్తే పార్టీ పునాదులు కూడా బలంగా ఉంటాయని తెలిపారు.

## మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్
# నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

● అధ్యక్షుడిగా కల్లెపల్లి రవి చంద్ర
● ప్రధాన కార్యదర్శిగా పాక రవీందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 10)ః మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కల్లెపల్లి రవి చంద్ర, ప్రధాన కార్యదర్శిగా పాక రవీందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం (మార్చి 10) ఉప్పర్ పల్లి లోని జిల్లా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కోలా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. నూతనంగా ఏర్పడిన కమిటీలో దేశం కృష్ణ గౌడ్ కోశాధికారిగా, పన్నాల బాల్ రెడ్డి, రవి కిరణ్ రెడ్డి ఉపాధ్యక్షులుగా, పి. రామకృష్ణ, రేణు యాదవ్ సహాయ కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రామారావు, శ్రీరాములు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు టి.యు.డబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి ఎం. వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి. మల్కయ్య, రచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి

## –చేవెళ్లలో సావిత్రిబాయి విగ్రహానికి నివాళులర్పించిన సంఘం సభ్యులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 10)ః నేటితరం మహిళలు సావిత్రి బాయి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని అలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బ్యాగరి ప్రభాకర్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ అన్నారు. చదువుల తల్లి సావిత్రి పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం చేవెళ్లలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మహిళల కోసం సావిత్రిబాయి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు విద్యాబోధన చేయడం జరిగిందన్నారు. తన భర్త జ్యోతిరావుపూలే సహకారంతో పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యాబోధన అందించారన్నారు. మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి మహిళలకు విద్యాబుద్ధులు నేర్పించారని ఈసందర్భంగా గుర్తు చేశారు. మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి ఆ రోజుల్లో మహిళల్లో చదువు ద్వారా చైతన్యం పెంపొందించాలని శ్రమించిన మహానాయకురాలు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా కోశాధికారి ఎంజాల వినోద్, జిల్లా ఉపాధ్యక్షులు తేరుపల్లి ప్రవీణ్, నియోజకవర్గం అధ్యక్షులు ఏర్పుల యాదగిరి, ఆలిండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కావలి గణేష్, సున్నపు నర్సింలు, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు పద్మరాఘువల్లి, ఉపాధ్యాయులు దుర్గామని, జ్యోతి, సుభ్ర, నాగసంధ్య తదితరులు ఉన్నారు.

# గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ఫలితాలను వర్గీకరణ చట్టం చేశాకే విడుదల చేయాలి

## – గండిపేట్ మండల ఇంచార్జ్ పుట్లగారి గణేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగలు

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 10): వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్స్, ఇతర అన్ని రకాల ఫలితాలను నిలిపివేయాలని గండిపేట్ మండల ఇంచార్జ్ పుట్లగారి గణేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగలు అన్నారు. పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండల నార్సింగి మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వారు నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3 లతో వేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు చేపట్టామన్నారు. కాంగ్రెస్‌లో ఉండే మాలల ఒత్తిడికి పలుకుబడికి తలొగ్గి మాదిగలకు, ఎస్సీ వర్గీకరణ కోరుకునే దళితులకు తీరని ద్రోహం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు ముమ్మాటికి వాస్తవమని స్పష్టం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంచిరేవుల గ్రామ అధ్యక్షులు రజినీకాంత్ మాదిగ, ఖానాపూర్ గ్రామ అధ్యక్షులు పెద్దపులి శంకర్ మాదిగ, లింగంపల్లి



దేవదాస్ మాదిగ, రంజిత్ మాదిగ, నరేష మాదిగ, నరేందర్ మాదిగ, బాలరామ్, గుండు మల్లప్ప, సాయి మాదిగ, మిట్టు మాదిగ, వెంకటేష్, కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వీయ స్వాలంబనతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం : ఎంపీడీవో కుసుమ మాధురి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 10) స్వీయ ఆర్థిక స్వాలంబనతోనే మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమని ఎంపీడీవో కుసుమ మాధురి చెప్పారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదికలో శిశు సంక్షేమ శాఖ, ప్రజ్వల సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూరి బా విద్యార్థినీలచే పట్టణంలో ర్యాలీ, మానవహారం నిర్వహించి మహిళలపై జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా, మహిళ సాధికారతకు అండగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని అందుకోసం ఉన్నత చదువులు చదువుకొని అన్ని రంగాలలో రాణించాలని ఆమె కోరారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, కుటుంబ బాధ్యతలను ఉద్యోగాలను సమన్వయం చేసుకొని అభివృద్ధి సాధించాలని ఆమె పిలుపునిచ్చారు. సిడిపిఓ శాంతి రేఖ మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, చిన్నతనంలో పెళ్లిళ్ల కు దూరంగా ఉండి చదువు కొనసాగించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె చెప్పారు. ప్రజల సంస్థ స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ బలరామకృష్ణ మాట్లాడుతూ తమ సంస్థ మహిళల అక్రమ రవాణా కు వ్యతిరేకంగా పనిచేస్తూ ఇప్పటికే 29 వేల మంది అమ్మాయిలను, మహిళలను కాపాడి పునరావాసం కల్పించినట్లు చెప్పారు. ఐ సి డి ఎస్, పోలీస్, జ్యుడీషియల్, ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ లతో కలిసి పనిచేస్తూ బాధితులను ఆదుకుంటున్నట్లు ఆయన వివరించారు. అనంతరం ఆమనగల్లు ఐసిడిఎస్



ప్రాజెక్టులో ప్రతిభ కనబరిచిన అంగన్వాడీ టీచర్లు నాగమణి, సుజాత, హెల్పర్లు మంగమ్మ ,సరస్వతి లను సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పద్మలత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ప్రజ్వల సిబ్బంది సురేష్ కుమార్, ఉమ, అంబర్ సింగ్, మిథాలీ రాజ్, రోజా, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# బీజేవైఎం నూతన కమిటీ ఎన్నిక



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 10):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో ఆదివారం బీజేవైఎం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎం వివేకానంద్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేవైఎం అధ్యక్షులు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శిని ఎన్నుకున్నారు. జల్ పల్లి బీజేవైఎం అధ్యక్షులుగా పెబ్బేటి నాగార్జున, బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా గుర్రం శివకుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు మాట్లాడుతూ. మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలపై పోరాడుతూ, ప్రజలకు అండగా నిలవాలన్నారు. అనంతరం ఎన్నికైన బీజేవైఎం నాయకులను శాలువాతో సన్మానించి, నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఏనగండ్ల శ్రీధర్ గౌడ్, గణపతి చించోలే, మనోజ్ కుమార్, బోడ హరికృష్ణ, శ్రీను, మల్లేష్ యాదవ్, సంతోష్, సుమిత్, జాకీర్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం : సీఐ కె.సీతారాం



కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 10): వేసవిలో ప్రజల దాహర్తి తీర్చేందుకు లివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కందుకూరు సీఐ కె.సీతారాం అన్నారు. సోమవారం మండలంలోని కందుకూరు గ్రామంలో ఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను సీఐ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత సేవాభావంతో ముందుకు సాగాలని, సామాన్య ప్రజల దాహర్తి తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆదర్శనీయన్నారు.యువత సహాయం చేయడంలో ముందుడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మోటె రమేష్, సభ్యులు పాముల రవీందర్,చిందం ప్రశాంత్,కందాడి శ్రీనివాస్, పట్నం సురేష్, నాయకులు సరికొండ పాండు,ఎగ్గిడి సత్తయ్య,సరికొండ జగన్, యువకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో దివ్య పూజాలకు అవార్డు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 10): అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో పని చేస్తున్న మహిళా సోదరీమణులకు నేషనల్ లెజెండరి ఎక్సలెన్స్ అవార్డులు, భారత సాహిత్య అనువాద ఫౌండేషన్ చైర్మెన్ కళారత్న బిక్కి కృష్ణ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ భారత హిందూ ప్రచార సభ ఖైరతాబాద్ లో నిర్వహించారు. బండ్లగూడ జాగీర్ గ్రామానికి చెందిన దివ్య పూసాలకు సామాజిక సేవా రంగంలో నేషనల్ లెజెండరి ఎక్సలెన్స్ అవార్డు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా దివ్య పూసాల మాట్లాడుతూ.. తనకు అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. సామాజిక సేవా రంగాల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటానని తెలిపారు.

# విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

## –ఎస్ఎఫ్ఐ అధ్యక్షకార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్‌కుమార్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 10)ః రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షకార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని, లేనిపక్షంలో వేలమంది విద్యార్థులతో అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడి స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కోసం కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ నాయకులు సమీర్, చరణ్‌గౌడ్, చందు, చారి, వినీత్, ఆదిత్య, విష్ణుగుప్తా, ఇర్ఫాన్, వివేకానంద, శశి, ఆకాష్, సోఫాయాన్, విష్ణు, శివ, నవీన్, కార్తీక్, మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం



● అద్దాని సత్యనారాయణ, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ● పాపారాయ విద్యానికేతన్ పాఠశాల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరిన సీఐ సత్యనారాయణ ● 15 కెమెరాలు ఏర్పాటు చేస్తానని ఒప్పుకున్న పాపా రాయ విద్యానికేతన్ పాఠశాల డైరెక్టర్ రామేశ్వర్ రెడ్డి



**మేడ్చల్,** మేజర్ న్యూస్ (మార్చి **10**)ః ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ అన్నారు. మేడ్చల్ పట్టణంలోని 21 వార్డులో శనివారం పాపారాయ విద్యానికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 28వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పాపారాయ విద్యానికేతన్ పాఠశాల పరిధిలో సుమారు 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పాఠశాల డైరెక్టర్లను కోరారు. అందుకు డైరెక్టర్ రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మీరు అడిగినట్టే 10 సీసీ కెమెరాలకు 15 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. దీంతోపాటు మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో, పురపాలక సంఘం పరిధిలో ఉన్న అన్ని ప్రధాన కూడళ్ళ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో జరిగే దోపిడీలు, ప్రమాదాలు, అనుమానిత వ్యక్తుల వివరాలను వెంటనే తెలుసుకుని నేర తీవ్రతను దోపిడీలను సీసీ కెమెరాల ద్వారా నివారించవచ్చని అందుకోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూర్య దినపత్రిక ద్వారా పురపాలక సంఘం నాయకులకు, ఆయా వార్డుల మాజీ కౌన్సిలర్లను, మండలంలోని గ్రామపంచాయతీ పెద్దలను, నాయకులను, ఆయా గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులకు కోరారు.

**అనుమానితులను కంట్రోల్ రూమ్ నుంచి పరిశీలన**
**: అద్దాని సత్యనారాయణ, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్**

హెచ్ డీ సీసీ కెమెరాల ద్వారా మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలలో ఏ కూడలిలోనైనా అనుమానిత వ్యక్తులు తిరిగిన ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న చోరీలకు పాల్పడ్డా, రోడ్డు ప్రమాదాలు జరిగిన మేడ్చల్ పోలీస్ స్టేషన్లో ఉన్న కంట్రోల్ రూం ద్వారా ఆ ప్రదేశం గుర్తించి ఘటనను జూమ్‌లో ఎల్‌సీడీ మానిటరింగ్ చేసి అనుమానితులను, నిందితులను వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది. రోడ్డు ప్రమాదం జరిగితే వెంటనే క్షతగాత్రులు పరిస్థితిని పరిశీలించి పోలీస్ స్టేషన్ కు, పెట్రో మొబైల్ కు సమాచారాన్ని ఇచ్చి క్షణాల వ్యవధిలో ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించవచ్చు. అనంతరం ఘటన జరిగిన చోట ట్రాఫిక్ ను క్లియర్ చేయవచ్చు. సీసీ కెమెరాకు 24 గంటలు తాము అందుబాటులో ఉంటామని వేగవంతంగా పనిచేయడానికి సీసీ కెమెరా వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుంది.

# వికాస్ జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే వర్ధంతి కార్యక్రమం



సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న ప్రతినిధులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 10)ః విద్యకు నోచుకోక వివక్షకు గురవుతున్న సమాజంలో దేశంలో నే మొట్టమొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మహిళలకు విద్యను అందజేసిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు స్వర్గీయ సావిత్రి బాయి పూలే అని రాష్ట్ర బిసి కమిషన్ మాజీ సభ్యు లు ఎన్.శుభప్రద్ పటేల్ అన్నారు. సోమవారం నాడు వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం (విడిడిఎఫ్) ఆధ్వర్యంలో వికాస్ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి పూలే వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పూలే దంపతులు సమాజంలో అంటరానితనం, అస్పృశ్యత, సతీసహగమనం లాంటి సామాజిక రుగ్మతలను రూపు మాపడానికి కృషి చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఫోరం జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ... నేడు మహిళలకు ఆకాశంలో సగం,అవకాశాలలో సగం అని అడిగే చైతన్యం వచ్చిందంటే ఆనాడు సావిత్రి బాయి పూలే చేసిన వీరోచిత పోరాటం, కృషి ఫలితమే అన్నారు. పూలే దంపతులు బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు మరవ లేనివని పేర్కొన్నారు. వారిని సమాజం మొత్తం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో పూలే దంపతుల విగ్రహాలను పెట్టాలని,వారి జన్మ దినం,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు కే.మారుతి, ఎన్.దేవదాస్,మానిక్ రెడ్డి, ఎమ్.దేవదాస్,తిరుపతి రెడ్డి, దత్తు, సుజిత్ మఠంల, సురేష్ ,సిద్ధికి,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పరిగిలో నియోజక వర్గ స్థాయి ఇందిరమ్మ కమిటీల సమావేశం

### పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్

పరిగి, మేజర్‌న్యూస్ (మార్చి 10)ః నేడు పరిగి పట్టణంలోని మినీ స్టేడియంలో ఇందిరమ్మ కమిటీల సభ్యులతో నియోజక వర్గ స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాం మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పరిగిలో ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఇందిరమ్మ కమిటీ సభ్యుల ద్వారానే ఇందిరమ్మండ్ల పంపిణీ జరిగేటట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది తెలిపారు. ఈ సందర్భంగా నేడు పరిగి లో నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ కమిటీల సభ్యుల మీటింగ్ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మరియు అడిషనల్ కలెక్టర్ హాజరౌతారని తెలిపారు. అనంతరం పట్టణంలోని జెడ్పీ హెచ్ ఎస్ స్కూలు ఆవరణలో మహిళా అభ్యర్థులకు జాబ్ మేళా కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా పరిగి నుండి వికారాబాద్ రోడ్డుకు నాలుగు లైన్ల రోడ్డు, పరిగి నుండి షాద్నగర్ రోడ్డుకు నాలుగు లేన్ల రోడ్డు , ఘుడ్సింగా పూర్ నుండి రంగారెడ్డిపల్లి వరకు డబల్ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. పరిగి కొత్త కుంట చెరువు పునరుద్ధరణ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. హెచ్ ఎం డి ఏ పరిధిలోపలికి పూడూరు మండలం మన్నెగూడ వరకు పొడిగించడం జరిగిందని వివరించారు. పరిగి – కృష్ణ రైల్వే లైన్ గురించి త్వరలో పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ వచ్చే బడ్జెట్ సెషన్ లో పరిగి లక్ష్మి దేవిపల్లి ప్రాజెక్టు గురించి నిధులు కేటాయించి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. వేసవి కాలం లో త్రాగునీటి సమస్య



రాకుండా అధికారులతో ప్రణాళిక తయారు చేయిస్తున్నం అని నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య రాకుండా చూసుకుంటామన్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఛైర్మెన్ పరశురాం రెడ్డి, వైస్ చైర్మన్ అయూబ్, బ్లాక్ అద్యక్షులు భరత్ కుమార్, సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, రవి, ప్యాక్స్ డైరెక్టర్లు, పలు డిపార్ట్మెంట్‌ల అధికారులు, జాబ్ ఫేర్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పనిచేసే వారిని గుర్తించండి

● జంపింగ్‌లను పక్కకు పెట్టండి ● చివరి వరకు జెండా మోసేది కార్యకర్తనే... ● పదవుల కోసం పార్టీ మారిన నాయకులను దూరం పెట్టండి ● పరిగి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్



పూడూర్ మేజర్ న్యూస్ (మార్చి 10)ః కాంగ్రెస్ పార్టీకోసం పనిచేసే వారిని గుర్తించి స్థానిక సంస్థల్లో అవకాశం కల్పించాలని పరిగి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్ ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్లుగా పార్టీ అధికారంలో లేకపోయినా పార్టీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడినట్లు తెలిపారు. గెలిచాక పూలదండలు శాలువా కప్పే వారి కంటే గెలుపు కోసం పనిచేసిన వారిని మరువద్దని సూచించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు కార్యకర్తలు పార్టీని నమ్ముకొని సర్పంచులు ఎంపీటీసీలు కావాలన్నా వారి కలలను సహకారం చేయాలని కోరారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసం ఎందరో వస్తుంటారు పోతుంటారు కానీ చివరి వరకు జెండా మోసేది ఒక కార్యకర్తనే అని గుర్తుచేశారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలంటే యువకులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని అన్నారు పార్టీ ఏ కార్యాచరణకు పిలుపునిచ్చిన పని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అందరిని కలుపుకుపోయి సమాన అవకాశాలు వచ్చే విధంగా చూడాలన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వచ్చే జంపింగ్ నాయకులకు అంత ప్రాధాన్యత ఇవ్వటం మంచిది కాదని అసహనం వ్యక్తం చేశారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా అహర్నిశలు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.

# ఆలయానికి రోడ్డు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూర్‌కు హామీ



కొడంగల్, మార్చి 10 (మేజర్ న్యూస్): కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ (కడా) ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి పర్యటించారు. సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్‌తో కలిసి ఆయన గ్రామ శివారులోని రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. కొడంగల్–తాండూర్ ప్రధాని రహదారి నుంచి ఆలయానికి సీసీ రోడ్డు నిర్మాణం, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూర్‌కు హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మప్ప, నరేందర్, మహేశ్, జనార్ధన్, సాయిలు, శ్యామప్ప, మహేశ్, సురేశ్, సయ్యద్‌పాషా, తదితరులు ఉన్నారు.

# పాంబండ దేవస్థానంలో టెంకాయల వేలం



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 10)ః కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉగాది సందర్భంగా జరిగే టెంకాయల వేలంపాట సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా 692000 కాకర్లపాడు వెంకటయ్య వేలం పాటలో దక్కించుకున్నారు. సంవత్సరం టెండరు పెద్ద జాతర చిన్న జాతర మినయించి టెంకాయలు ప్రసాదం904000 రూపాయలకు శివప్రసాద్ దక్కించుకున్నారు. వేలం పాట కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, కార్యనిర్వాహణాధికారి బాల నరసయ్య, ఇన్స్పెక్టర్ మధు బాబు, మరియు ధర్మకర్తలు, గ్రామ పెద్దలు, అర్చకులు పాండుశర్మ, పాల్గొన్నారు.

# వీధిన పడ్డ మాడల్‌స్కూల్ కంప్యూటర్ ఆపరేటర్

- ఆసుపత్రికని వెళ్లితే ఉద్యోగం పీకేశారు.
- ఓ ఆపరేటర్ ధీన గాథ.
- పనిలేక పస్తులుండే స్థితి.



నిరసన తెలుపుతున్న ఆపరేటర్‌కుటుంబం,

మర్పల్లి మేజర్‌న్యూస్ (మార్చి10): ఆరోగ్యం బాగాలేదనీ ఆసుపత్రికనీ వెళ్ళితే కడుపులో గడ్డ అయిందనీ డాక్టర్లు చూచించడంతో మర్పల్లి మాడల్‌స్కూల్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వయిస్తూన్నానీ ప్రీన్సీపాల్ మేడం ప్రమీలకు ఫోన్‌లో సమాచారం ఇచ్చాననీ సరే చికాత్స చేసుకోవాలనీ తర్వాత చూద్దామనీప్రీన్సీపాల్ మేడం తెలిపిందనీ చికిత్స అనంతరం పాఠశాలకు వెళ్ళితే మాకుఅవసరం లేదు మరోకరు నీస్థానంలో పనిచేస్తూన్నారనీ మేడం తన ఉద్యోగాన్ని తొలగించారనీ కంప్యూటర్ ఆపరేటర్ మహేశ్ తన దీనగాథ వెల్లుబుచ్చాడు.తను గత 2013 నుండి మర్పల్లి మాడల్‌స్కూల్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గావిధులు నిర్వహించాననీ నేడు అర్థాంతరంగా విధుల నుండి తొలగిఆస్తే తనతమ కుటుంబం వీధిన పడుతుందనీ మేడంకు వేడుకోగా తనకు తెలియదుఏజన్సీ వారే తొలగించినట్లు ప్రన్సీపాల్,ప్రిన్సీపాల్ తొలగించారనీ ఏజేన్సీవారు ఒకరిపై మరొకరు బొంకుతూ తనను వబుదజపాలు చేశారనీ ఆపరేటర్ మహేశ్ తనఆవేధన చెందాడు.ఇప్పుడు తనను మద్యంతరంలో విధుల నుండి తొలగిస్తే తనూ ఏమి చెయ్యాలోపాలు పోవడంలేదనీ సోమవారం ఉదయం తన కుటుంబ సభ్యులతో మాడల్ స్కూల్‌ముందు నిరసన వ్యక్తం చేశారు. స్థానికులకే అవకాశం కలిచాలి. ఏజేన్సీల ద్వార అయినా,మరే ఇతర కారణాల వలనఅయిన ముందుగా సమాచారం ఇచ్చి,లేక పేపర్‌ప్రకటన ఇచ్చిన తర్వాత స్థానికులుఎవ్వరు రానిఏడల అర్హత గల వారిని నియమించుకోవాలనే నిబందనలున్న వాటినితుంగలో తొక్కిప్రన్సీపాల్ తన ఇస్తాను సారంగా వ్యవరించడం విచారకరమనీ కొందరు. స్థానిక నాయకులు మండిపడుతున్నారు. ఇటీవల ఇంటర్మీడియేట్ పరీక్షలలో సైతం హాల్‌టికెట్లకోసం 300 కలెక్షన్ చేయడం పేపర్లో కథనాలు రావడంతో మళ్ళి తిరిగి రిటన్ చేసిన సంఘటన విధితమే అయితే ప్రిన్సీపాల్ ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లు మాడల్‌స్కూల్ నడుస్తున్నట్లు కొన్ని ఆరోపనలు ఉన్నాయి అధికారులు స్పందించి సరైనా విఛారణ చేసి ఆపరేటర్‌కు న్యాడం చేసి అవినీతి అక్రమాలకతావులేకుండా చూడాలనీ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తూన్నారు.



మహేశ్ ఫైల్‌ఫోటో

# మూడు నెలలుగా జీతాలు లేవు

- ఆందోళనలో కార్మికులు
- సమస్య పరిష్కారం త్వరలో: మున్సిపల్ కమిషనర్ నాగమణి




దమ్మాయిగూడ కమీషనర్‌కు వినతి సమర్పిస్తున్న కార్మికులు.

కీసర, మేజర్ న్యూస్ (మార్చి, 10):మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో జీవనోపాధి కష్టతరమవుతోందని పారిశుద్ధ్య కార్మికులు సోమవారం దమ్మాయి గూడ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. కార్మికుల ఆవేదన తాము నిరంతరం పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమై ఉంటామని, కానీ వేతనాలు అందక కుటుంబ పోషణ కష్టమవుతోందని కార్మికులు వాపోయారు. మేము రోజూ కష్టపడుతున్నాం, కానీ జీతాలు లేవు. పిల్లల చదువు, కిరాణా సరుకులు, ఆరోగ్య ఖర్చులు భరించడం ఇబ్బందిగా మారింది అంటూ తమ బాధను వ్యక్తం చేశారు.మున్సిపల్ కమిషనర్ స్పందనఈ సమస్యపై మున్సిపల్



కీసర వార్డు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు.

కమిషనర్ ఎ.నాగమణి స్పందిస్తూ, ప్రతి కార్మికుడికి త్వరలోనే జీతాలు అంద జేస్తాం. ఈ విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం అని తెలిపా రు. ప్రభుత్వం కార్మికుల సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.కార్మికుల హెచ్చరికఅయితే, వేతనాలు వెంటనే చెల్లించకపోతే మరింత తీవ్ర స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపడతామని కార్మికులు హెచ్చరిం చారు.ఇతర సంఘాల మద్దతునిరసన నేపథ్యంలో ఐఎఫ్‌టియు యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.శివబాబు, జిల్లా నాయకులు దుబ్బాక యాదయ్య కార్మి కులకు మద్దతుగా నిలిచారు. 17వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు.సమస్య పరిష్కారంపై ఆసక్తిము న్సిపల్ అధికారుల హామీ మేరకు వేతనాలు త్వరలో చెల్లిస్తారా, లేక మరోసారి ఆలస్యం జరుగుతుందా? అన్నది వేచిచూడాల్సిందే.ఈ నిరసన కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు నరసింహ, బాలయ్య, రవీందర్, రవి, అనిత, అంకిరెడి పల్లి తిమ్మాయిపల్లి, నర్సంపల్లి యాదగిరి, కీసర కార్మికులు పాల్గొన్నారు. తెలంగా ణ ఆదర్శ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కూడా పూర్తి మద్దతు ప్రకటించింది.

## ప్రజల ఫిర్యాదులు పునరావృతం కాకుండా

# పరిష్కార దిశగా కృషి చేయాలి

**అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 10): ప్రజలు వరుసగా అదే సమస్యలపై ఫిర్యాదులు చేయకుండా, వాటికి శాశ్వత పరిష్కారం అందించాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 55 ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలి. ప్రజలు మళ్లీ మళ్లీ అదే సమస్యలపై ఫిర్యాదు చేయకుండా, అట్టి సమస్యలకు పరిష్కారం చూపేందుకు అన్ని శాఖల సంబందిత అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.



**ఆన్‌లైన్ మానిటరింగ్ – సమయస్ఫూర్తిగా స్పందన**



ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని, అలాగే ప్రత్యేకంగా పెండింగ్ దరఖాస్తులను పరిశీలిస్తూ వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి సంబందిత శాఖల అధికారులు తప్పనిసరి హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ హరిప్రియ, లా– ఆఫీసర్ చంద్రావతి, డిఆర్డిఒ సాంబశివరావు, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యతోనే మనిషికి విలువ

- భవిష్య స్కూల్‌లో ఉత్సాహంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 10):సమాజంలో మనిషికి విలువ, గౌరవం ఉన్నతమైన విద్యతోనే సాధ్యమని భవిష్య హై స్కూల్ కర్రస్పాండెంట్ రాఘవేందర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ భవిష్య హై స్కూల్‌లో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో అందరినీ అలరించారు. యూకేజీ నుంచి ఒకటవ తరగతికి, 5వ తరగతి నుంచి 6వ తరగతికి చేరుకున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ, మెడల్స్ వేసి, ప్రశంస పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ. విద్యార్థులు విద్యతోపాటు, క్రమశిక్షణ, పోటీ తత్వం కలిగి, పెద్దలను గౌరవించాలని అన్నారు. సమాజంలో మనిషి విలువ పెరగాలంటే అది విద్యా ద్వారానే సాధ్యమన్నారు. భవిష్య స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా సృజనాత్మక విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శిల్ప, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సావిత్రి బాయి పులే ఆశయ సాధనకు కృషి చేద్దాం



షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 10 ): షాబాద్ మండల కేంద్రంలో గల బాలికల ఉన్నత పాఠశాలలో ఆమె యొక్క విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖ పులమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్రీల అభ్యున్నతికి ఆమె చేసిన కృషి,సమాజంలో స్త్రీల గౌరవానికి,మహిళా అక్షరాస్యత వంటి కార్యక్రమాలు ఎన్నో చేసిందని,ఆనాటి ఆ కాలంలో అనేక కష్టాలు, విపత్కర పరిస్థితులను అధిగమించి బడుగు, బలహీన వర్గాలకు విద్యా జ్యోతిగా వెలిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమి టీ డైరెక్టర్ సంజీవ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య,గుండాల అశో క్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు రాహుల్ గుప్తా,శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, ప్రభాకర్ రెడ్డి,ఎండి ఖజా పాషా,గౌరీశ్వర్, నర్సింలు,బచ్చన్న గారి ప్రభాకర్ రెడ్డి,జి.అంజయ్య,రామ్ రెడ్డి, కిషోర్ నాయక్,రఫీక్,టేకులపల్లి రాఘవేంద్ర స్వామి,సత్తయ్య, మహేందర్,శ్రీ పాల్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిల్లా పశుగణాభివృద్ధి సంస్థకు మాడ్గుల పశువైద్యాధికారి బదిలీ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 10): మాడ్గుల మండల పశువైద్యాధికారి డాక్టర్ గ్యార శేఖర్ బదిలీపై శంషాబాద్‌కు వెళ్ళగా ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టిన పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకర్‌రెడ్డి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థలో వెటర్నరి డాక్టర్‌గా బదిలీపై వెళ్ళారు. తాను బదిలీపై వెళ్ళడంతో పశుసంవర్ధకశాఖ ఉన్నతాధికారులు ఇర్విన్ పశువైద్యాధికారి శంకరయ్యకు మాడ్గుల పశువైద్యులుగా అధనపు బాధ్యతలు అప్పగించినట్లు శ్రీకర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత యేడాది సెప్టెంబర్‌లో మాడ్గుల పశువైద్యులుగా బాధ్యతలు చేపట్టినప్పటినుండి తనకు అన్నివిధాలుగా సహకారం అందించిన మండల రైతులు, పాడిరైతులు, గాపాలమిత్రలు, ప్రజాప్రతినిధులు, పశువైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్రత కల్పించాకే...

# గ్రూప్ ఫలితాలను వెల్లడించాలి

● కీసరలోని అమరవీరుల స్థూపం వద్ద దీక్షకు దిగిన మండల ఎంఆర్‌పిఎస్ నేతలు ● సంఘీభావం ప్రకటించిన జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్‌వై ఆశోక్‌మాదిగ



కీసర అమరవీరుల స్థూపం వద్ద దీక్ష చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నేతలు.

కీసర,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు చట్టబద్రత కల్పించే వరకు గ్రూప్ పరీక్షలు ఫలితాలు నిలిపివేయాలని మేడ్చల్ జిల్లా ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ డిమాండ్ చేశారు. కీసర మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మంచాల మహేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్ మాదిగల ఆధ్వర్యంలో కీసర అమరవీరుల స్థూపం వద్ద ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు నిరవధిక దీక్షలకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అసెంబ్లీలో వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించేంతవరకు నోటిఫికేషన్ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 గ్రూప్-2 గ్రూప్-3 మరియు ఊచ్చి, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగాల ఫలితాలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిరసన దీక్షలు చేపట్టడం జరిగింది. భారతదేశంలోనే అత్యున్నత న్యాయస్థానమైన రాజ్యాంగ ధర్మశానం ఎస్సీలను ఏ బి సి డి ల వర్గీకరించుకుని హక్కు రాష్ట్రాలకు ఉంది అన్నప్పుడు ఆగస్టు ఒకటి నాడు అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండానే డీఎస్సీ ఉద్యోగాలు భర్తీ చేసి మాదిగలకు మోసం చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలకు తలొగ్గి వర్గీకరణ అమలు చేయకుండానే నోటిఫికేషన్లో ఫలితాలను రిలీజ్ చేసి మాదిగలకు మరోసారి మోసం చేయాలనుకున్నారు. వర్గీకరణ లేకుండా గ్రూప్-1 గ్రూప్-2 గ్రూప్-3 ఉద్యోగాలు భర్తీ చేస్తే మాదిగలకు తీరని అన్యాయం జరుగుతుంది గనుక తక్షణమే నోటిఫికేషన్ల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వర్గీక అమలు చేసిన తర్వాత నోటిఫికేషన్ ఫలితాలు విడుదల చేస్తే మాదిగ జాతికి న్యాయం జరుగుతుంది కావున వర్గీకరణ అమలు చేయకుండా నోటిఫికేషన్ ఫలితాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అంతిమ దశకు చేరుకున్న ఈ దశలో ఒకవైపు షమీమ్ అక్తర్ గారి కమిషన్ నివేదిక గడువు పెంచి నివేదికను సమర్పించే ఈ సమయంలో నోటిఫికేషన్ ఫలితాలను విడుదల చేసి మాదిగలకు మోసం చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉండడం అది తన ప్రభుత్వానికే నష్టం అని గుర్తు చేశారు కమిషన్లను లోపాలను సవరించకుండా ఒకవైపు వర్గీకరణ గురించి వేదికల మీద మాట్లాడుతూ వర్గీకరణ లేకుండానే ఫలితాలు రిలీజ్ చేయడమంటే మాలల కొమ్ముకాస్తున్నట్టు మాకు స్పష్టంగా అర్థమైంది వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగ నోటిఫికేషన్ల ఫలితాలను రిలీజ్ చేస్తే భవిష్యత్తులో ఉద్యమం తీవ్ర రూపం దాల్చుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు కేశాపగా రాంచందర్ మాదిగ, మండల మాజీ ఎంపిపి రామారం సుజాత, కీసర మండల ఎంఆర్‌పిఎస్ ఉపాధ్యక్షులు తుడుం శ్రీనివాస్ మాదిగ, తుడుం బాల్‌రాజ్ మాదిగ, అదికార ప్రతినిధి గంగి ఆంజనేయులు మాదిగ, కీసర మండల మాజీ ఎంపిటీసీ మంచాల పెంటయ్య మాదిగ, మాజీ కౌన్సిలర్లు నాగాయపల్లి సుజాత, మంగళపురి వెంకటేశ్ మాదిగ, సీనియర్ నేతలు శీలం మల్లేష్ మాదిగ, పొడువల్ల రవి మాదిగ, మీసాల భాస్కర్ మాదిగ, నీరుడు మధుబాబు మాదిగ, మీసాల శ్రీశైలం మాదిగ, కొమ్ము లక్ష్మణ్ మాదిగ, పొడువల్ల రఘు మాదిగలు తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న నేతలు.

# వాటర్ స్పోర్ట్స్ అకాడమిలో అడ్మిషన్లు

● గిరిజన విద్యార్థులకు అరుదైన అవకాశం

● జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జి.వినోద్ కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 10)ః

గిరిజన విద్యార్థులకు అరుదైన అవకాశాన్ని కల్పిస్తూ బోయినపల్లిలో వాటర్ స్పోర్ట్స్ అకాడమి ప్రారంభం కానుందని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖా అధికారి జి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఈ అకాడమిలో కాయాకింగ్, కెనోయింగ్, సెయిలింగ్ వంటి వాటర్ స్పోర్ట్స్‌లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న 10 మంది బాలురు, 10 మంది బాలికలకు మాత్రమే ప్రవేశం కల్పించనున్నారు. ఎంపిక ప్రక్రియలో విద్యార్థుల ఎత్తు, బరువు, స్టాండింగ్ బ్రాడ్ జంప్, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, 30మీ. ఫ్లయింగ్ స్టార్ట్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, 800మీ. పరుగు వంటి శారీరక సామర్థ్య పరీక్షలను



పరిగణనలోకి తీసుకుంటారు. అకాడమిలో విద్యార్థులకు ఉచిత వసతి, ఆహారం, స్పోర్ట్స్ దుస్తులు, షూస్, ప్రత్యేక శిక్షణ వంటి సదుపాయాలు కల్పించనున్నారు. 31 ఆగస్టు 2025 నాటికి 9-11 సంవత్సరాల వయస్సు కలిగి, ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. దరఖాస్తుతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, బోనఫైడ్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించాలి. దరఖాస్తుల స్వీకరణకు మార్చి 15, 2025 చివరి తేదీగా నిర్ధారించారు. ఆసక్తి గల విద్యార్థులు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. గిరిజన విద్యార్థులు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్ సూచించారు.

# వేసవి కాలంలో నీటి ఎద్దడిని అరికట్టాలి: స్పెషల్ ఆఫీసర్ సంధ్య




శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 10)ః రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తూంకుంట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి సంధ్య అన్నారు.సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో కమిషనర్ జి. వెంకట గోపాల్‌తో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే, ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో వందశాతం పన్నుల వసూలుకు అధికారులు సిద్ధం కావాలని ఆదేశించారు. ఈ పర్యటనలో భాగంగా సీఐఎస్ఎఫ్ క్యాంపస్‌లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బయో మైనింగ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ సునీత, ఆర్వో అర్షద్ అహ్మద్, ఆర్ఐలు భాస్కర్, రేణుకతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

● మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 10)ః ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూర్తుందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం మూడు చింతలపల్లి మండలం అనంతారం గ్రామంలో జరిగిన శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కేతమ్మ వార్ల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, మల్లన్న దయతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నానని అన్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జి.మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ ఎండి గౌస్ పాషా,బీఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్ రెడ్డి, యాదవ సంఘాల నాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## నవాబ్‌పేట్‌లో ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన



నవాబ్ మేజర్ న్యూస్ (మార్చి 10)ః ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం నవాబుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయం ముందు నిరసన రిలే దీక్ష నిర్వహించారు. ఏబిసిడి వర్గీకరణ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం సరైన సమాధానం చెప్పకుండానే గ్రూప్ 1గ్రూప్ 2 గ్రూప్ 3 లతోపాటు అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుట్ట కింద రవికుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండలం అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ, బద్రి మాదిగ, నర్సిములు మాదిగ, నర్సిములు మాదిగ, చంద్రం మాదిగ, శ్రీకాంత్ మాదిగ, మాదిగ సంజీవ్‌మాదిగ, రమేష్ మాదిగ, రాములు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## పారామౌంట్ ఎవెన్యూ అసోసియేషన్ ఎన్నికల్లో... వెల్ఫేర్ అసోసియేషన్ ఘనవిజయం



కీసర,మేజర్ న్యూస్(మార్చి,10):నాగారం, శిల్పానగర్‌లోని పారామౌంట్ ఎవెన్యూ అపార్ట్మెంట్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం రోజున ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో పారామౌంట్ వెల్ఫేర్ అసోసియేషన్ పార్టీ 107 ఓట్ల మెజారిటీతో విజయం సాధించగా, పారామౌంట్ డెవలప్మెంట్ కమిటీ 51 ఓట్లతో రన్నర్‌గా నిలిచింది. 208 ఫ్లాట్ల యజమానుల సమక్షంలో ఐదుగురు ఎలక్షన్ ఆఫీసర్లు, ఎనిమిది మంది అడ్వైజరీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. మొత్తం 158 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, దేశ-విదేశాలలో ఉన్న యజమానుల కోసం ప్రత్యేకంగా ఇ-ఓటింగ్ విధానం అమలు చేయడం విశేషం. మొత్తం 26 ఓట్లు ఇ-ఓటింగ్ ద్వారా నమోదయ్యాయి. పారామౌంట్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున గుడివాడ త్రినాథరావు కార్యదర్శిగా, కొట్టె మనోహర్ అధ్యక్షుడిగా, హరి సాయి కృష్ణ కోశాధికారిగా, వి. జయ చంద్ర జాయింట్ సెక్రటరీగా, వరలక్ష్మి రెడ్డి, మోసూరు శ్రీనివాసరావు, ఎనగంధుల ప్రసాద్, శ్రీనాథ్ కశ్యప్ కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నికయ్యారు. ఓట్ల లెక్కింపు అధికారి సోమ కిరణ్ విజయ ప్రకటన చేశారు. ఈ ఘనవిజయాన్ని అపార్ట్మెంట్ వాసులు సంబరంగా జరుపుకుంటూ టపాసులు పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. కొత్తగా ఎన్నికైన కమిటీ అపార్ట్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహిళలకు స్ఫూర్తి ప్రధాత..సావిత్రి బాయి పూలే : ఆర్ పీ ఇందిరా ప్రియదర్శిని





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘుసంస్కర్త సావిత్రిబాయి పూలే మహిళలు అందరికీ స్ఫూర్తి ప్రధాత అని డ్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్ ఇందిరా ప్రియదర్శిని అన్నారు. సోమ వారం సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా గౌతంనగర్ చౌరస్తాలోని ఆమె విగ్రహానికి ఇందిరా ప్రియదర్శిని, తన సహ చర ఆర్ పీలు భవాని, అశ్వినితో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరా ప్రియదర్శిని మాట్లాడు తూ..సావిత్రిబాయి పూలే మహిళలు చైత న్యానికి, అభ్యున్నతికి, సమస్యల పరిష్కారా నికి ఎంతో కృాఎషి చేశారని తెలిపారు. పీడిత ప్రజలు, ముఖ్యంగా స్త్రీల విద్యాభివృాఎద్ధికి కృాఎషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని ఆమె కొనియాడారు. స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్ర, మంచి వక్త సావిత్రి బాయి పూలే అన్నారు. నేటితరం మహిళలందరూ సావిత్రి బాయి పూలేను స్ఫూర్తిగా తీసుకొని, తమ ఇంట్లో ఆడపిల్లని చదివించి, ఆమెను గొప్పగా ఎదగనివ్వాలి, స్వశక్తితో బతికేలా ప్రొత్సహిం చాలని, అదే మనమందరం ఆమెకు ఇచ్చే ఘనమైన నివాళి ఆమె అన్నారు. ఈ కార్య క్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు శేఖర్, రాజు, చక్రవర్తి, దాస్, మణి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా..విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం స్వర్ణోత్సవాలు!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం స్వర్ణోత్సవాలు(1974-2024) యాభై యేళ్ళపండుగను నాంపల్లి తె లుగు విశ్వవిద్యాలయంలో అత్యంత వైభంగా నిర్వహించారు. స్వర్ణోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ నిర్వహించారు. ప్రారంభ సభలో తెలంగాణ తొలి శాషన సభాపతి సిరికొండ మధుసూదనాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చట్టసభల్లో విశ్వబ్రాహ్మణులు ఉండాలని, రాజ్యాధికార దిశగా ఎదగాలని ఆయన సూచించారు. పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఉండే విశ్వబ్రాహ్మణసమాజంలో స్వయం ప్రతిభ కృషితో విశ్వబ్రాహ్మణులు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. తానుకూడా ఎంతో ప్రతికూల పరిస్థితులను దాటుకుని ఎదిగిన్నట్లు సిరికొండ పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణ సమాజానికి విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం దశను, దిశను అంఇంచాలని సూచించారు. నేటి పరిస్థితులకు అనుగుణంగా ధర్మపీఠం విస్తృతికి వ్యూహాత్మకంగా ప్రణాళికాయుతంగా పనిచేయాలని సిరికొండ సూచించారు. విశ్వబ్రాహ్మణధర్మపీఠం సభాపతి ప్రొ.త్రిమూర్తుల గౌరీశంకర్ , పులిగిల్ల శ్రీనివాసాచార్యులు, కొన్యాల శివానందం, సేవారత్న చొల్లేటి కృష్ణమాచార్యులు విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం సంచాలకులు -వేడుకలను సమన్వయం చే సారు. పద్మశ్రీకూరెళ్ళ వితలచార్యులు,పద్మశ్రీ స్థపతి డా.వేలు ఆనందాచారిలను ``స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని ఘనంగా సత్కరించారు. విశ్వశిల్పి రామప్ప రమణీయ శిల్పకళ(చొల్లేటికృష్ణమాచార్యులు),కన్నెకంటి వెంకటర మణ రచించిన కాకతీయ వ్యాసమంజరి గ్రంథాల ఆవిష్కరణ జరిగింది. వివిధ రంగాల్లో ప్రతిభ చూపుతున్న విశ్వబ్రాహ్మణప్రముఖులకు ఈ సందర్భంగా సత్కారాలు ఉంటాయి. ధర్మపీఠం పూర్వ సభాపతులు-ఎర్రోజు లక్ష్మణాచారి, డా.చిన్మయ బ్రహ్మకవి, డా.శోభిరాల సత్యనారాయణ ,డా.వీవీఎల్ నరసింహారావు, డా.రాపాక ఏకాంబరాచార్యులు-సాహిత్యం, సేవలపై సంస్మరణంగా ప్రత్యేక ప్రసంగాలను ఏర్పాటు చేసారు.పండిత సభను నిర్వహించారు. డా.లాలుకోట వెంకటచారి, కుందారపు గణేషాచారి, వేములవాడ మదన్ మోహన్,జస్టిస్ చంద్రకుమార్ , దోరణాల విశ్వకర్మ,పెందోట సోము, కొండపి శ్రీవెంకట గణేష్ బాబు, తెలంగాణతల్లి (ఉద్యమ)రూపశిల్పి బీవీఆర్‌చారి,వీణా విద్వాంసురాలు డాక్టర్ పంకజా మల్లిక్, టీకేచారి, ఎర్రోజు లక్ష్మణాచారి, చామర్తి వాణీశ్వరశాస్త్రి, బొజ్జ లక్ష్మణసేన, ముంజంపల్లి వీరబ్రహ్మేంద్రాచార్యులు,డా.కొల్లోజు కనకాచారి, పులుకూరి చంద్రప్రకాశరావు,గార్లపాటి గురుబ్రహ్మాచార్యులు,రామడడు నర్సిం హాచార్యస్వామి, సూరోజు మంజుల-తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. సుమారు 100మంది వివిధరంగాల్లో ప్రతిభావంతులను సంస్థ ఆత్మీయంగా సత్కరించింది. తెలంగాణ , ఆంధ్ర పలు జిల్లాల నుండి విశ్వబ్రాహ్మణ ప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

# డాక్టర్స్ కాలనీలో శ్రీ శివ సూర్య రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన



కర్మ న్ ఘాట్,మేజర్ న్యూస్ :డాక్టర్స్ కాలనీలో శ్రీ శివ సూర్య రామాలయం శంఖుస్థాపన కార్యక్రమం వేదపండితులు బ్రహ్మశ్రీ సన్నిధానం శ్రీధర శర్మ చేతులమీదుగా పూజా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పూజా కార్యక్రమంలో జిగిని రామమూర్తి, వక్కలంక శ్రీనివాస రావు,రామాచార్యులు, వన్నాడీ శ్రీనివాస్, శివరాం, వుటుకురి దయాకర్, దండెం జనార్దన్ రెడ్డి, డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి, జీకే సత్యనారాయణ, ఆకారవు కృాఎష్ణ, చంద్రయ్యా, రామన్ గౌడ్, నరేష్, మమత, సరిత, నిత్య, కృాఎష్ణకుమారి, సంధ్య, రాధిక, రమ, వాణి, సీత, విజయలక్ష్మి, నాగేష్, ఎలిశెట్టి ప్రకాష్, తోట హనుమంతు, సాగర్, మల్లేష్ ఈ కార్యక్రమనికి అతిదులు స్థానిక సరూర్ నగర్ మరియు ఆర్. కె. పురం బీజేపీ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ , కార్పొరేటర్ రాధా దిరజ్ రెడ్డి పూజలో పాలుగొని స్వామి వారి ఆశిస్సులు తీసుకొన్నారు.వారు మాట్లాడుతూ హిందు దేవాలయాలను పరిరక్షించ వలసిన భాధ్యత భక్తులపై ఉందని, దైవ సన్నిధిలో జరువుకునే కార్యక్రమాలకు మా సహాయ సహకారాలు ఎప్పుడు ఉటాయని అన్నారు. ఇప్పటివరకు ఎక్కడ లేని సూర్య దేవాలయం మన ప్రాంతములో నిర్మించ తలపెట్టిన శ్రీ సూర్య రామాలయ ట్రస్ట్ బోర్డు సభ్యులకు, డాక్టర్స్ కాలనీ కమిటీ సభ్యులు ,కాలనీవాసులకు కృాఎతజ్ఞతలు తెలిపారు. సరూర్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయిన శంకర్ యాదవ్ , సిద్దు, కబీర్ దాస్ పాలుగోన్నారు.

# మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 10): మహిళలందరూ ఐకమత్యంగా ఉండి అన్ని రంగాల్లో సాధికారత సాధించాలని నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పరమ పవిత్రమైన కాశీ యాత్రలో భాగంగా ఉత్తర్‌ప్రదేశ్ అయోధ్యలో మహిళా దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహి ళల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. మహిళా సాధికారతకు కుటుంబ సభ్యులు సహకరించాలన్నారు. మహిళలకు ప్రోత్సాహం అందిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు అభివృద్ధి బాటలు వేసేది మహిళ

★ ఏనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి10):మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ మాజీ ఎంపీటీసీ అనిత యాదవ్ సౌజన్యంతో శ్రీరస్తు కన్వెన్షన్ హాల్ మిథిలా నగర్లో పెద్ద ఎత్తున 200 మంది మహిళలతో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలందరినీ నిర్వాహకులు శాలువాలతో సత్కరించి మెమెంటోలు బహుకరించారు. మహిళలతో లక్కీ డ్రా నిర్వహించి ఎంపికైన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మహిళలు ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పువ్వులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ తాజా మాజీ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మాజీ మహిళా కార్పొరేటర్లు మేకల విజయలక్ష్మి, దోమలపల్లి ధనలక్ష్మి, మాదారి సురేఖ రమేష్, గడ్డమీది రేఖ లక్ష్మణ్,అంగన్వాడీ టీచర్ సంగం, రాష్ట్ర అధ్యక్షులు బొమ్మరబోయిన బిక్షపమ్మ గ్రంథాలయ మాజీ డైరెక్టర్ మాధవి, మహేశ్వరం నియోజకవర్గ మహిళా బి ఆర్ఎస్ ఉపాధ్యక్షురాలు మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి వివిధ కాలనీలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎస్ వి అల్ట్రా విజన్ ఐకేర్‌ను ప్రారంభించిన మాజీ మేయర్ పారిజాత





బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 10):మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ కార్పొరేషన్ పరిధిలో ఎస్ వీ అల్ట్రా విజన్ ఐ కేర్ ను తెలంగాణ ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి బి ఎం సి మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏదుల ప్రతాపరెడ్డి, గోలి రంజిత్ , గిరి ముదిరాజ్, అనిల్ గౌడ్, నిర్వాహకులు నేనావత్ విమల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నకేశవస్వామి ఆలయంలో డిసిసి అధికార ప్రతినిధి పూజలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 10): కడ్తాల్ మండల కేంద్రంలోని లక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయంలో సోమవారం డిసిసి అధికార ప్రతినిధి, కడ్తాల్ మాజీ ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ఉత్తర ద్వారానికి నూతనంగా డిజైన్ చేసిన ప్రవేశద్వారాన్ని అమర్చడాన్ని పురస్కరించుకొని ఆయన స్థానిక నాయకులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు మేళ్ళూరి వెంకటేశ్వరశర్మ, శ్రీధర్‌తో పాటు దేవాలయకమిటి చైర్మన్ పాలాది ఆంజనేయులు,సభ్యులు, నాయకులు బ్రహ్మచారి, ఎర్రోళ్ల రాఘవేందర్, సాయిరెడ్డి, యాదయ్య గౌడ్, భాను, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సర్కార్ ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ తర్వాతే

# గ్రూప్స్ ఫలితాలను సర్కార్ విడుదల చేయాలి

- కీసరలో నిరసన వ్యక్తం చేసిన మండల ఎంఆర్పిఎస్ నేతలు
- నేటి నుండి గ్రామగ్రామాన నిరాహార దీక్షలకు పిలుపునిచ్చిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ




కీసర,మేజర్న్యూస్ఃరాష్ట్ర ప్రభుత్వం ఎస్సి ఎబిసిడి వర్గీకరణ పూర్తిస్థాయిలో చేయ కుండా గ్రూప్ పరీక్షల ఫలితాలు విడుదల చేస్తుండటం సరైన పద్ధతి కాదని హెచ్చరిస్తూ కీసర మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మంచాల మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో కీసర అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలుపడం జరిగింది. ఎంఆర్పిఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ సూచనల మేరకు ఆదివారం నిరసన కార్యక్రమం చేప్పట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రూప్ పరిక్ష ఫలితాల విషయంలో తీసుకున్న నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకొని మాదిగలు, ఉప కులాల జనాభా నిష్పతిని పరిగణలోకి తీసుకున్న తర్వాతే ఫలితాలు విడుదల చేయాలని లేదంటే మాదిగల పోరాటం మరింత ఉధృతం అవుతుందని కాంగ్రెస్ సర్కార్‌ను హెచ్చరించారు. జిల్లా నాయకత్వం ఆదేశాల మేరకు సోమవారం నుండి కీసర మండలంలోని అన్ని గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎబిసిడి వర్గీకరణ, ఉద్యోగ నియమకాల విషయంలో వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ నిరసనలు, దీక్షలు చేప్పటడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కీసర మండల ఎంఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్ మాదిగ, ఉపాధ్యక్షులు కంచమీది సంతోష్ మాదిగ, తుడుం శ్రీనివాస్ మాదిగ, తుడుం బాల్ రాజ్ మాదిగ, మండల మహిళ అధ్యక్షురాలు నాగయ్యపల్లి సుజాత శ్రీనివాస్ మాదిగ, మాజీ ఎంపీపీ రామారం సుజాత మాదిగ, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్ మాదిగ, కీసర గ్రామశాఖ ఇంచార్జి శీలం మల్లేష్ మాదిగ, కీసర అధ్యక్షుడు కుంటోళ్ల విజయ్ మాదిగ, రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు బందెల పరమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి మంచాల నర్సింగ్ రావు మాదిగ, చిర్యాల్ గ్రామశాఖ అధ్యక్షుడు బండారి నర్సింగ్ రావు మాదిగ, బక్కని కిరణ్ మాదిగ, సీనియర్ నాయకులు కట్ట శంకరయ్య మాదిగ, బంటు శ్రీనివాస్ మాదిగ, పుంద్రు రాకేష్ మాదిగ, పొడవోల రవి మాదిగ, చినింగని సుధాకర్ మాదిగ, టీచర్ భిక్షపతి మాదిగ, నిరుడు మధుబాబు మాదిగ, తుడుం కిషోర్ మాదిగ, గంగి సుధాకర్ మాదిగ, పలువురు పాల్గొన్నారు.



# రబీ పంటల పరిరక్షణపై సమీక్ష




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 10)ః రబీ పంటల పరిరక్షణపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సాగునీటి సరఫ రా, విద్యుత్ అందుబాటుపై అధికారులతో సమీక్షించారు. అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండి ముషారఫ్ పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కూడా జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.




# నాగారం ఓల్డ్ విలేజ్‌లో భారీ దొంగతనం

- **16** తులాల బంగారం, **45** తులాల వెండి, రూ. **20,000** నగదు అపహరణ

కీసర మేజర్ న్యూస్, (మార్చి,9):
నాగారం ఓల్డ్ విలేజ్‌కు చెందిన ప్రదీప్ కుమార్ కొప్పుల, తన కుటుంబంతో కలిసి మార్చి 8న శనివారం రాత్రి బీబీనగర్ పడమటి సోమారం శివాలయంకి వెళ్లారు. రాత్రి 8 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి వెళ్లగా, ఆదివారం రోజు (మార్చి 9) ఉదయం 8 గంటలకు తిరిగి వచ్చి చూడగా, ఇంటి తాళం విరగొట్టి ఉండడం గమనించారు.దొంగలు ఇంట్లోకి చొరబడి 16 తులాల బంగారం, 45 తులాల వెండి, రూ. 20,000 నగదు అపహరించినట్లు బాధితుడు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న కీసర పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై కీసర ఇన్స్పెక్టర్ కస్పరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ, దొంగతనంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నాము. ఇంటి పరిసరాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలు పరిశీలిస్తున్నాం. త్వరలోనే నిందితులను గుర్తించి కఠిన చర్య లు తీసుకుంటాం అని తెలిపారు.ఈ ఘటనపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి దొంగతనాలు పునరావృతం కాకుండా పోలీసులు పటిష్ట మైన నిఘా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంటి వద్ద సీసీ కెమెరాలను పరిశీలించి, నిందితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# తాండూరులో ధూమ్ ధామ్‌గా మహిళల దినోత్సవం

- వివిధ శాకల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలను ఒకేచోట చేర్చి సన్మానం
- పలువురు మహిళలను ఘనంగా సన్మానించినా ఎమెల్యే మనోహర్ రెడ్డి



మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఎమెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 10)ః
తాండూరు పట్టణంలో మహిళల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషకరమని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. జగత్తు సృష్టిలోని గొప్ప సృష్టి మహిళా అని ఆయన అన్నారు.తాండూరు పట్టణాలలోని ఎస్వీఆర్ గార్డెన్ లో సోమవారం నాడు ఎమెల్యే ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా తాండూరులో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం శుభపరిణామం అని అన్నారు. గతంలో మహిళలు అంటే వంటింటికి పరిమితం అయ్యేవారు అని,నేడు అవకాశాలు రావాలి కానీ అన్ని రంగాల్లో ముందుకు వెళ్లడానికి మహిళలు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. నింగి,నేల అనే తేడా లేకుండా అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు ఎక్కువ రానిస్తున్నారని అన్నారు. మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి అవకాశాలు కల్పిస్తున్నారని,ప్రభుత్వం ఏర్పాటు అయిన ఏడాదిన్నర సంవత్సరం లోపే మహిళలకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టారని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా స్వయం సహాయక సంఘాలకు తొలి విడతగా 150 బస్సులను అద్దెకు ఇచ్చే కార్యక్రమాన్ని అమలు చేశారని ఎమెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.



# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 10)ః ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూర్తుందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం మూడు చింతలపల్లి మండలం అనంతారం గ్రామంలో జరిగిన శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కేతమ్మ వార్ల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, మల్లన్న దయతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నానని అన్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జి.మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ ఎండి గౌస్ పాషా,బీఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్ రెడ్డి, యాదవ సంఘాల నాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రేశ్వర స్వామి టెంపుల్‌లో ప్రత్యేక పూజలు చేసిన శ్రీనివాస్ రెడ్డి

- తన పుట్టిన రోజు సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొందిన బుయ్యాని



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 10)ః తాండూరు పట్టణంలోని శ్రీ భావిగి భద్రేశ్వర స్వామివారి దేవాలయం లో సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత మరియు ఆర్బిఓఎల్ ఫ్యాక్టరీ అధినేత ఐన శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తన పుట్టిన రోజు సందర్భంగా దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు శ్రీనివాస్ రెడ్డి పేరుమీద అభిషేకం చేసి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా బద్రేశ్వర ఆలయ కమిటీ ఛైర్మెన్ పటేల్ కిరణ్ తోపాటు పాలకమం డల సభ్యులు శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ పటేల్ కిరణ్ తోపాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.